చలో.. చలో.. కవ్వాల్

కవ్వాల్ అభయారణ్యం.. అందాలను చూసేందుకు.. ఆస్వాదించేందుకు వచ్చిపోయే పర్యాటకుల సందడి రోజురోజుకూ పెరిగిపోతోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ మండలం నుంచి బస్సులలో, కార్లలో, ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రయాణికులకు, బాటసారులు ప్రయాణం కనువిందుగా ఉంటుందంటున్నారు. దట్టమైన అడవుల్లోకి వెళ్తూ ఉంటూ.. పులలు, చిరుతలు, జింకలు, మనుబోతులు, అడవిపందులు, అడవి గేదెలు, కుందేళ్లు, పాములు, ఉడుములు, ముళ్లపందులు వంటి అటవీ జంతువులు ఎన్నో చూపరులను ఆకట్టుకుంటాయి. అందుకే కవ్వాల్ అడవుల్లో ప్రయాణం అంటే పిల్లలు, పెద్దలు ఇలా అందరూ ఇష్టపడుతుంటారు. కనులకు వీణుల విందును అందించే కవ్వాల్ అభయారణ్యం అందాలపై 'ఆదివారం సండే స్పెషల్'లో ప్రత్యేక కథనం..



పచ్చని కవ్వాల్ అడవుల మధ్య ఉన్న రోడ్డు

కవ్వాల్ అడవుల్లో కనువిందు చేసే ప్రయాణం

- దట్టమైన వృక్షాలతో పరుచుకున్న అభయారణ్యం
- అడుగడునా వివధ రకాల వన్య ప్రాణుల సందడి
- ఉదయం పూట దట్టమైన అటవీ ప్రాంతంలోనే మకాం
- రాత్రి వేళ మరింత కనువిందు చేయనున్న పులులు, మనుబోతులు, జింకలు, ఎలుగుబంట్లు వంటి అటవీ జంతువులు
- ఉమ్మడి జిల్లాలోని ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతంలో విస్తారంగా ఉన్న కవ్వాల్ అభయారణ్యం

మిగితా విరాలు 7వ పేజీలో..



రోడ్డుపై గుంతలను పూడ్చుతున్న టీవీటీ గ్రామ యువకులు

బోథ్ టీవీటీ రోడ్డుపై గుంతల పూడ్చివేత

బోథ్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం నుంచి సోనాల మండలానికి వెళ్లే టీవీటీ రోడ్డు గుంతలమయంగా మారడంతో టీవీటీ గ్రామ యువకులు శనివారం గుంతలను పూడ్చారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా యువకులు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల పలువురు అభినందించారు.

పలు చట్టాలపై యువతకు అవగాహన

ఉట్నూర్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని హస్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ యువతకు ఫోక్సో, బాల్య వివాహాలు నిరోధక చట్టం గురించి గణిత ఉపాధ్యాయులు అజయ్‌పవార్ శనివారం అవగాహన కల్పించారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ చూసిన మేరకు హస్నాపూర్‌లోని అన్న బావుసాటే యువజన సంఘం, వివేకానంద యువజన సంఘం మరియు గోర్‌సేన యువజన సంఘ సభ్యులకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అజయ్ తెలిపారు. అజయ్ మాట్లాడుతూ అందరికీ చట్టాలపైన అవగాహన అవసరం అన్నారు.



హస్నాపూర్‌లో యువతకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గజ గజ



- జిల్లా వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు
- రికార్డు స్థాయిలో 14.2 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు
- శీతల గాలుల ప్రభావంతో పెరిగిపోతున్న చలి తీవ్రత
- నవంబరులోనే వణుకుతున్న గిరిజన గ్రామాలు
- అప్రమత్తంగా ఉండాలంటూ వైద్యుల హెచ్చరికలు

జిల్లా అంతటా కమ్ముకున్న చలి మేఘాలు!!

జిల్లా వాతావరణంలో.. మార్పులు చోటు చేసుకోవడంతో చలితీవ్రత పెరిగి పోతోంది. గత నాలుగైదు రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు వేగంగా పడిపోతున్నాయి. రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు జిల్లాలో నమోదవుతున్నాయి. గరిష్ఠ ఉష్ణోగ్రతలలో పెద్దగా మార్పు కనిపించక పోయినా.. కనిష్ఠ ఉష్ణోగ్రతలు రోజురోజుకూ తగ్గుతూ వస్తున్నాయి.

ఆదిలాబాద్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): జిల్లాలో చలితీవ్రత మొదలు కావడంతో వేడినీళ్లతోనే స్నానాలు చేసే పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యంగా వసతిగృహాలు, గురుకులాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులు ఉదయం పూట చన్నీళ్ల స్నానాలు చేస్తూ గజగజ వణికి పోతున్నా రు. పగలంతా ఎండతీవ్రత కనిపిస్తున్న సాయంత్రం చలి మొదలవుతుంది. శీతలగాలులతో ఒక్కసారిగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయి చలి తీవ్రత ఎ రి గి పోయింది. శనివారం





జిల్లాను కమ్మేసిన పొగమంచు

నవంబరు 1వ తేదీ నుంచి జిల్లాలో నమోదైన కనిష్ఠ ఉష్ణోగ్రతలిలా..

తేదీ	గరిష్ఠం	కనిష్ఠం
నవంబర్ 1	30.3	22.2
నవంబర్ 2	33.3	23.5
నవంబర్ 3	33.8	22.7
నవంబర్ 4	33.5	22.2
నవంబర్ 5	31.8	18.2
నవంబర్ 6	31.3	17.2
నవంబర్ 7	32.2	16.3
నవంబర్ 8	31.8	14.2

జిల్లా గరిష్ఠ ఉష్ణోగ్రతలు 31.8 డిగ్రీలు కాగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు 14.2కు చేరుకున్నాయి. ఈ సీజన్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడం ఇదేమొదటిసారి. ప్రతియేటా జిల్లాలో డిసెంబరు,జనవరిలలోనే కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ప్రధానంగా డిసెంబరు 19, 20, 21, 22వ తేదీలలో రికార్డు స్థాయిలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అధిక వర్షపాతం, మండిపోయే ఎండలు, వణుకు పుట్టించే చలి మూడు కాలాలు ఒకే మాదిరిగా ప్రభావం చూపుతాయి. అయితే చలితీవ్రత పెరిగి పోతున్న నేపథ్యంలో ప్రజలు చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ఈసారి చలి ప్రభావం ఎక్కువే : శ్రీధర్‌చౌహాన్, వాతావరణ శాఖ సీనియర్ శాస్త్రవేత్త

గతేడుతో పోల్చుకుంటే ఈసారి చలి ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. గత నాలుగైదు రోజులుగా జిల్లా పై చలిగాలుల ప్రభావం కనిపిస్తుంది. రబీలో సాగు చేసే శనగ పంటకు మేలు జరుగుతుంది. కురుస్తున్న పొగమంచుతో పంటల ఎదుగుదలకు తోడ్పడుతుంది. అయితే కొన్ని చీడ పీడలు పంటను ఆశించే అవకాశం ఉంటుంది. రైతులు చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి.

పగలు ఎండ.. రాత్రి చలి

నైరుతి రుతుపవనాలు తిరోగమనం కావడంతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. పగలంతా తీవ్రమైన ఎండ దంచికొడుతున్నా.. సాయంత్రం వేళల్లో వాతావరణం పూర్తిగా చల్లబడిపోతోంది. రాత్రి వేళల్లో చలితీవ్ర తతో పాటు మంచు కురుస్తుంది. మిశ్రమమైన వాతావరణంతో సీజనల్

(తరువాయి 6వ పేజీలో....)

23న ఆదివాసీల ధర్మ యుద్ధం బహిరంగ సభ జయప్రదం చేయండి

- వాల్ పోస్టర్ విడుదల చేసిన ఆదివాసీ నాయకులు

తలమడుగు, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): ఆదివాసీల ధర్మ యుద్ధం బహిరంగ సభను జయప్రదం చేయాలంటూ ఆదివాసీ నాయకులు మండల కేంద్రంలో శనివారం వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ బచావో లంబాడా హటావో అనే ప్రధాన నినాదంతో గత 30 సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్నారని అన్నారు. వలస వచ్చిన లంబాలను ఎస్టీ జాబితా నుంచి తొలిగించలానే ఏకైక డిమాండ్‌తో ఈనెల నవంబరు 23న ఉట్నూర్ కేంద్రంగా ఎంపీడీవో గ్రౌండ్‌లో ధర్మ యుద్ధం పేరిట ఆదివాసీల భారీ బహిరంగ సభను నిర్వహించ తలపెట్టారని అన్నారు. మండలంలోని పునాగూడ రాయి సెంటర్ సార్మేడి సిడం మాదవ్ గారి చేతుల మీద వాల్ పోస్టర్‌ను ఆవిష్కరణ చేసి ప్రతి ఆదివాసీ గుడాలలో ప్రచారం నిర్వహించాలని, ఆదివాసీ ధర్మ యుద్దం సభ పాల్గొనాలని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు పేందోర్ దాదిరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈ సభకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి ఆదివాసులు పెద్ద మొత్తంలో పాల్గొంటారు కావున మండలం నుంచి కూడా ప్రతి ఆదివాసీ గుడాల నుంచి ప్రజలు తరలి రావాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రాయిసిడం జంగు పటేల్, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పూసం ఇస్రు ఆదివాసి విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కనక గణేష్, కుంరం జ్ఞానేశ్వర్ తుడుం దెబ్బ ఆదిలాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జంగాల పోచన్న తుడుందెబ్బ తలమడుగు అధ్యక్షులు, మండల సార్ మేడి సిడం మాధవ్, అడే శంకర్, కత్లే గణపథ్. కుమ్రం చత్రపతి.కుంర దేవ్రావ్, కుమ్రా సీతారాం, సమస్త గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

జనావాసాలలో పందుల సంచారాన్ని నియంత్రించాలి : ఇన్‌చార్జి పీవో

ఉట్నూర్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): జనావాసాలలో పందుల సంచారాన్ని నియంత్రించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఇన్‌చార్జీ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ పంచాయతీ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు శనివారం ఉట్నూర్ పరిధిలోని పలుప్రాంతాలలో పందులను పట్టుకుని అటవి ప్రాంతానికి తరలించారు. ప్రజల సంక్షేమం, వ్యవసాయ పంట సాగును కాపాడేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రాజెక్టు అధికారి తెలిపారు. వ్యవసాయ పంట సాగును పందులదాడి నుంచి రక్షించడంతో పాటు పందుల కారణంగా వ్యాప్తి చెందే వ్యాధులను నియంత్రించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే చర్యలలో భాగంగా పందులను అటవీ శాఖ సిబ్బంది సమన్వయంతో పట్టుకుని అటవీ ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని ఆయన తెలిపారు.



పందులను పట్టుకుంటున్న దృశ్యం

పోలీసుల గౌరవ ప్రతిష్టలు పెంచేలా..

విధులు నిర్వర్తించాలి

- తాంసి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ అఖిల్ మహాజన్
- స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు పరిశీలన



ఫైళ్లను పరిశీలిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్



పోలీసులకు విధుల పట్ల అవగాహన కల్పిస్తూ..

తాంసి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం తాంసి పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీకి పూల మొక్కను ఆది లాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కె.ఫణిధర్, తాంసి ఎస్ఐ జీవన్ రెడ్డిలు అందజేసి సాదరంగా ఆహ్వానించారు. మొదటగా సిబ్బంది ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించిన జిల్లా ఎస్పీ, పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి పరిశుభ్రతపై ప్రశంసించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా సిబ్బందిని కేటాయించి, పోలీసు గౌరవ ప్రతిష్టలు పెంచే విధంగా నిర్వహణ చేపట్టాలన్నారు. సమాజంలో నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ ఉండాలని, అమాయకులను, బాధితులను మోసం చేసే మోసగాళ్లపై చట్టపరంగా చర్యలను తీసుకోవాలని సూచించారు. పోలీసు గౌరవానికి భంగం కలిగించే వారిని, విధులకు ఆటంకపరచిన వారిని ఉపేక్షించరాదని తెలియజేశారు. మండలంలో ప్రతి ఒక్క గ్రామానికి విపిఓని కేటాయించి వీలైనంత సార్లు సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

వాహన ప్రమాదాలపై నిఘా పెట్టాలి

ఎట్టి పరిస్థితుల్లోనూ వాహన ప్రమాదాలు జరగకుండా రోడ్డుపై సాయంత్రం సమయాలలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ జరుగకుండా పర్యవేక్షించాలన్నారు. మండలంలో ఎలాంటి గంజాయి, గుడుంబా, మాదకద్రవ్యాలు తాగడం, రవాణా, పండించడం, వ్యాపారం లాంటివి జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాల నిర్వహించే నేరస్తులపై కేసులు నమోదు చేస్తూ ఉండాలని తెలిపారు. మండలంలో నేరాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని సైబర్ క్రైమ్, మహిళల పట్ల జరుగు నేరాలు, బాలికల పట్ల జరుగు నేరాలపై, బాల్య వివాహాలు జరగకుండా చైతన్య పరచాలని సూచించారు. యువతకు భవిష్యత్తుపై, వారి బాధ్యతలను తెలిసే విధంగా చైతన్య పరచాలన్నారు. గ్రామంలో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తూ, గ్రా మస్తులకు సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతపై తెలియజేయాలన్నారు. రిసెప్షన్, బ్లూ కోర్టు, డయల్ హండ్రెడ్, సిడిఓ, వర్టికల్స్ నిర్వహించే సిబ్బంది విధులను త్రీవారం క్రమం తప్పకుండా పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు రివార్డులు, ప్రశంసాపత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తేమ శాతం పేరుతో సీసీఐ ఇబ్బందులు

నేరడిగొండలో పత్తి రైతుల ధర్నా | తేమశాతం, కొనుగోళ్ల పరిమితి పెంచాలని ఆందోళన | కిలోమీటరు మేర ఆగిన వాహనాలు

నేరడిగొండ, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని జాతీయ రహదారిపై గంటసేపు పత్తి రైతుల రాస్తారోకో చేపట్టారు. ఇరువైపులా కిలోమీటర్ మేర వాహనాలు నిలవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎస్ఐ ఇమ్రాన్ సిబ్బందితో కలిసి రైతులను ఎంత సముదాయించిన రైతులు జిల్లా కలెక్టర్ వచ్చే వరకు రాస్తారోకో విరమించేది లేదని పట్టుపట్టారు. దీంతో స్థానిక ఎంఆర్ఐ నాగోరావు రైతుల డిమాండ్‌లను సీసీఐ అధికారులతో మాట్లాడి పరిష్కారం అయ్యేలా కృషిచేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకో విరమించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి, సీసీఐకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పత్తి రైతును తేమశాతం పేరుతో సీసీఐ ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కపాస్ యాప్ ద్వారా సమస్యలు తప్పడం లేదన్నారు. తేమ శాతాన్ని 12 నుంచి 20కి పెంచి రైతుల వద్ద ఉన్న పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎకరాకు 12 క్వింటళ్ల పత్తి కొనుగోలు చేయాలన్నారు. కిసాన్ కపాస్ యాప్‌ను వెంటనే తొలగించి పాతవిధానం ద్వారానే పత్తికొనుగోళ్ల చేపట్టాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంతేకాకుండా సోయా పంటను ఎకరాకు 10 క్వింటాళ్లు కొనుగోలు చేసి దేశానికీ వెన్నుముక అయినా రైతును ఆదుకోవాలని రైతులు కోరారు. పార్టీల కతీతంగా రాజకీయ నాయకులు సైతం ఈ రాస్తారోకోలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఆడే వసంత్‌రావు, మాజీ జడ్పీటీసీ భీంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేష్, ప్రఫుల్ చందర్‌రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, పద్మనాభారెడ్డి, జాదవ్ మహేందర్, కపిల్ నాని, గంగారెడ్డి, సురేందర్, మురళీగౌడ్, ఎల్లుల అశోక్, బానోత్ వసంత్‌రావు, రూప్‌సింగ్, గోవింద్‌రావు, పాండు, తదితరులు ఉన్నారు.

'పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి'

గుడిహత్నూర్: ఇటీవల తుపాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం పరిహారం అందించి ఆదుకోవాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన రైతులతో కలిసి తమ నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురిసిన అకాల భారీ వర్షాలతో వివిధ రకాలైన ప్రధానంగా పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, ఆకు కూరగాయలు, పంటలు నష్టపోయయన్నారు. ఇటీవల జిల్లాలో పర్యటించిన జిల్లా ఇన్‌చార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు నష్టపోయిన పంటలకు ఎకరాకి పది వేల రూపాయల నష్టపరిహారం ఇస్తామని హామీవ్వడంతో రైతులు ఎంతోకొంత ఆర్థిక సహాయం అందుతుందని ఎదురు చూసినా.. ఇంత వరకు కూడా ఏ ఒక్క రైతుకి కూడా పంట నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. దీంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. పత్తి పంట కొనుగోలు చేసే సమయంలో తేమ శాతం పేరిట కొర్రిలు పెట్టకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. వెంటనే నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతులు జనార్దన్, అశోక్, సుదర్శన్, దశరథ్, తదితరులు ఉన్నారు.



నేరడిగొండ జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న రైతులు, నాయకులు



లింగాపూర్‌లో పంటలను పరిశీలిస్తున్న సంగెపు బొర్రన్న, రైతులు



రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో మాట్లాడుతున్న శీతల్‌చౌహాన్

విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వ చర్యలు అభినందనీయం : శీతల్ చౌహాన్

ఉట్నూర్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి చేపట్టిన చర్యలు అభినందనీయమని స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శీతల్‌చౌహాన్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన 79వ రాష్ట్ర వార్షిక కౌన్సిల్ సమావేశంలో శీతల్‌చౌహాన్ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను కొనియాడారు. ముఖ్యంగా బదిలీలు పదోన్నతులు చేపట్టడం, నూతన ఉపాధ్యాయ నియమకాలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు ప్రాతినిధ్యం చేయడం జరిగిందని అన్నారు. అలాగే ఉపాధ్యాయ, పెన్షన్ రైతులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పీఆర్సీని ఇప్పటి వరకు ప్రకటించక పోవడం బాధాకరమని అన్నారు. పాఠశాల నిర్వహణకు ప్రభుత్వం తీసుకొచ్చిన ఎఫ్‌ఆర్‌ఎస్ విధానం వల్ల చాలా సమయం ఉదయం పూట వృధాగా పోతుందని, దీని వల్ల విద్యార్థి నష్టపోతున్నాడని, అలాకాకుండా ఎఫ్‌ఆర్‌ఎస్ చేపట్టడానికి అవుట్ సోర్సింగ్ విధానంలో నియమకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా పాఠశాలలోని స్కావెంజర్ల వేతనాలను విద్యార్థుల యొక్క అటెండెన్స్ సరాసరి ఆధారంగా చెల్లించడం చాలా బాధకరమని, ఈ విధానాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు భీమనాథుని రవి, ప్రధాన కార్యదర్శి సదానందంగౌడ్, ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాలువలోకి దూసుకెళ్లిన వాహనం

బోథ్ నవంబరు 8(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక ఉన్న పాఠశాలలో విద్యార్థులను దించి తిరిగి వస్తుండగా జీపు ప్రమాదానికి గురైంది. పాఠశాల గేటు నుంచి రోడ్డు ఎక్కగానే రోడ్డు పక్కనలోకి వెళ్లి ప్రమాదానికి గురైంది. దీంతో వెంటనే జేసీబీ ద్వారా వాహనాన్ని బయటకు లాగారు. శిశుమందిర్‌కి వెళ్లే రోడ్డు చిన్నగా ఉండడంతో ఈ విధమైన సంఘటనకు నోచుకుందని స్థానికులు అంటున్నారు.

రోడ్డెక్కిన వ్యాపారం.. ప్రయాణికుల ఇక్కట్లు

బోథ్; నవంబరు 8(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపైన రోడ్డుకిరువైపుల వ్యాపార సంస్థల వారు తమ వ్యాపారాలను నిర్వహించుకుంటున్నారు. అయితే కొంతమంది వ్యాపారులు తమ వ్యాపారాన్ని రోడ్లపైనే కొనసాగిస్తూ ఉండడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. రోడ్లపై వ్యాపారాలు చేస్తున్నడంతో వ్యాపారస ముదాయాల ముందు జనం వాహనాలు పార్కింగ్ చేసి ఉంచడంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. అధికారులు రోడ్లపై జరిగే వ్యాపారాలను అరికట్టాల్సిన అవసరం ఉంది.



బోథ్ బస్టాండ్‌లో రోడ్డుపై రద్దీ ఇలా..

ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్న నాయకులు
- మండలాల్లో బాణాసంచా కాల్చి సంబురాలు

మావల, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవన్‌లో ఘనంగా జరిగాయి. శనివారం పెద్ద సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దిగంబర్ రావు పటేల్, గుడిపెల్లి నగేష్, సామ రూపేష్ రెడ్డి,లోక ప్రవీణ్ రెడ్డి, మునిగెల విట్టల్, బండి దేవిదాస్ చారి, ఎంఏ షకీల్, రాంకుమార్, శ్రీలేఖ, షబాన, ఆలం రూపారోస్, ఇజ్జగిరి సంజయ్, మహ్మద్ రఫీఖ్, కందుల సుకెందర్, చుక్కబొట్ల రాకేష్, అజయ్, పుండ్రు నరేష్ రెడ్డి, ఖయ్యూమ్, ప్రశాంత్ తదితరులున్నారు.

ఆదిలాబాద్(మావల): సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మావలలోని వారి నివాసంలో జరిపిన సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం బాణాసంచా కాల్చి సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మావల మండల్ అధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, రహీమ్ ఖాన్, అలీమ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్: మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకుని మాజీ సర్పంచ్ ఉపేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అలాగే, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసిన అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉన్న వికాసం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల పాఠశాల వద్ద రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకుని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని పండ్లు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు లింగంపల్లి చంద్రయ్య, ఆర్టీఏ మెంబర్ దూట రాజేశ్వర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

నేరడిగొండ: తెలంగాణ రెండవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని నేతలు, కార్యకర్తలు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ వైస్ ఛైర్మన్ ఆడే వసంత్‌రావు కేక్‌కట్ చేసి ఒకరినోకరు తినిపించుకున్నారు. రాజశేఖర్‌రెడ్డి, మందుల రమేష్, మురళీగౌడ్, ఆడే రమేష్, రాథోడ్ వసంత్‌రావు, తదితరులు ఉన్నారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి వీవ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. బాణా సంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముఖడే ఉత్తం మాట్లాడారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు డాక్టర్ పూజిత తో కలిసి కాంగ్రెస్ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మీర్జా యాకూబ్ బేగ్, సోమోరే నాగోరావు, వైస్ ఎంపీపీ పద్వాల్ గోపాల్ సింగ్, పడ్ వరుణ్ పటేల్, సోన్ కాంబ్లే జితేందర్, తదితరులున్నారు.



ఆదిలాబాద్‌లో సీఎం జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లెపూల నర్సయ్య కాంగ్రెస్ పార్టీ నాయకుతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షులు జల్కే పాండురంగ్, మార్కెట్ డైరెక్టర్ పోరెడ్డి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

తాంసి: ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. మండల పార్టీ కన్వీనర్ కౌడాల నారాయణ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ కన్వీనర్ రాజేశ్వర్, సీనియర్ నాయకులు ప్రకాష్ రావు, ఫార్మ అధికారి శైలజ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను సిరికొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నార్నూర్: ఏజెన్సీ గిరిజన ప్రాంతంలోని నార్నూర్, గాదిగూడ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. గాంధీ చౌక్ వద్ద సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి బి.గజానంద్ నాయక్, పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రాష్ట్ర ప్రజల అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. సంక్షేమ పరంగా దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందన్నారు. కార్యక్రమంలో కాంతరావు దూర్గే, దళిత రత్న అవార్డు గ్రహీత కోరేలా మహేందర్, షేక్ దస్తగిరి, మొహమ్మద్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న గాలికుంటు నివారణ టీకాలు

నేరడిగొండ, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని రోల్ మామడ గ్రామంలో శనివారం పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. డాక్టర్ రాథోడ్ జీవన్ గ్రామంలో ఉన్న పశువులకు టీకాలను వేశారు. ప్రతీ ఒక్క పశు పోషకులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



రోల్ మామడలో నివారణ టీకాలు వేస్తున్న రాథోడ్ జీవన్

గజ.. గజ..

(5వ పేజీ తరువాయి...)

వ్యాధుల బారీనపడి దగ్గు, జలుబు, జ్వరంతో ప్రజలు అస్వస్థతకు గురవుతున్నారు. నవం బరు మొదటివారం నుంచే చలితీవ్రత ఎక్కువ కావడంతో ఈయేడు కనిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయే ప్రమాదం ఉందంటున్నారు. రాబోయే రోజుల్లో చలి తీవ్రత మరింతగా పెరిగే అవకాశం ఉందని వా తావరణ శాఖ నిపుణులు పేర్కొంటున్నారు. గతేడు 3.6 డిగ్రీలకు కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోవడంతో రికార్డు నమోదైంది. జిల్లాలో బోథ్ మండలం పొచ్చెర, సోనాల, గుర్రాలతండా, భీంపూర్ మండలం అర్లి(టి), తలమడుగు మండలం కోసాయి, ఆదిలాబాద్ రూరల్ మండ లం ఖండాల, బేల మండలం చప్రాల, బోరజ్, తదితర ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమో దయ్యే అవకాశం ఉంటుంది. ప్రతియేటా జిల్లాలో డిసెంబరు, జనవరి మాసాలను అతిశీతల మాసాలుగా పరిగణిస్తారు.

దట్టమైన పొగమంచు

ఉదయం వేళల్లో మారుమూల గిరిజన గ్రామాలలో దట్టమైన పొగమంచు కప్పేస్తుంది. గత వారం రోజులుగా చలితీవ్రత పెరిగి పోయిందంటూ మారుమూల ప్రాంతాల ప్రజలు పేర్కొంటున్నారు. రాత్రివేళల్లో వెచ్చని దుస్తులను ధరించి చలి నుంచి కాపాడుకుంటున్నారు. దట్టమైన పొగమంచుతో ఉదయం వేళల్లో జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. పొగమంచు కురిసే సమయంలో వాహనదారులు జాగ్రత్తగా వాహనాలను నడపాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఉదయం, సాయం త్రం వేళల్లో చలి తీవ్రతతో గిరిజన గ్రామాలు గజ గజ వణికి పోతున్నాయి. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే డిసెంబరు, జనవరి మాసాలలో చలి తీవ్రత ఎలా ఉంటుందోనని? గిరిజనం బెంబెలెత్తి పోతున్నారు. సాయంత్రం 4 గంటల నుంచే చల్లని ఈదురు గాలులు వీస్తుండడంతో ప్రజలు ఇళ్లకే పరిమితం అవుతున్నారు. ప్రధానంగా భీంపూర్, ఇంద్రవెల్లి, నార్నూర్, గాదిగూడ, బజార్‌హత్నూర్, సిరికొండ, తలమడుగు మండలాల్లోని ఏజెన్సీ గిరి జన ప్రాంతాల్లో దట్టమైన అడవులు ఉండడంతో చలిగాలుల తీవ్రత ఎక్కువగా కనిపిస్తుంది.



కన్వీనర్, కోకన్వీనర్‌లను సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం

- టీయూడబ్ల్యూజే కన్వీనర్ మాధస్తూ రాజేశ్వర్

ఆదిలాబాద్(మావల), నవంబరు 8(ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని టీయూడబ్ల్యూజే జిల్లా కన్వీనర్, కోకన్వీనర్ మాధస్తూ రాజేశ్వర్, నూకల దేవేందర్‌లు పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కన్వీనర్, కో కన్వీనర్‌లుగా రాజేశ్వర్, దేవేందర్‌లు నియామకం కాగా, వారి నియామకాన్ని హర్షిస్తూ పలు సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. కాగా, శనివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని యాదవ సంఘ భవనంలో వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం దుర్గం ట్రస్ట్ ఛైర్మన్ వారి కార్యాలయంలో సైతం వారిని సన్మానించి అభినందనలు తెలిపారు. రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ వారికీ పూల బొకే శాలువాతో సన్మానం చేశారు. అదేవిధంగా ప్రెస్‌క్లబ్‌లోనూ వారిని ఘనంగా సన్మానించారు. ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న జర్నలిస్టుల ఇళ్ల పట్టాల మంజూరు కోసం కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు డిస్కవరీ డ్రీమ్స్ పాఠశాల విద్యార్థులు



విద్యార్థులను ప్రశంసిస్తున్న ఎస్సై

తానూర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం తానూర్‌లోని డిస్కవరి డ్రీమ్స్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికయినట్లు ప్రిన్సిపాల్ వల్కోడ్ పెంటాజీ తెలిపారు. గత సెప్టెంబర్ నెలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో భాగంగా ప్రతిభ కనబరిచిన జే ఆదిత్య, జే. రాంప్రసాద్‌లు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని పేర్కొన్నారు. వీరి ఈ నెల 9వ తేది ఆదివారం జరిగే 12 రాష్ట్ర స్థాయిలో యోగా స్పోర్ట్ చాంపియన్ షిప్ 2025లో పాల్గొననున్నట్లు తెలిపారు. కాగా వీరికి ఎంఈవో నరేందర్, పాఠశాల కరస్పాండెంట్ బయవాడ్ రాజు, ఉమ్మడి జిల్లా యోగ అసోయేషన్ అధ్యక్షులు పోతన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినంది ఆల్‌దిబెస్ట్ చెప్పారు. అదే విధంగా ఎస్సై హన్మండ్లు ఈ విద్యార్థులను ప్రశంసా పత్రం అందజేసి మెడల్‌తో అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఖానాపూర్ విద్యార్థులు

ఖానాపూర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి ఫుటల్ బాల్ ఎంపిక పోటీల్లో ఖానాపూర్ జడ్పీఎస్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, పీడీ సుజాతలు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల మంచిర్యాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలలో పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినిలు ఓ. ఇందు, డి.దివ్యలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆమె పేర్కొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఉపాధ్యాయులు, స్థానికులు అభినందిస్తున్నారు.

దేశ పునర్నిర్మాణానికి అంకితమవ్వాలి



అభ్యాసవర్గ ప్రారంభోత్సవంలో ఏబీవీపీ ప్రతినిధులు

భైంసా, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు,యువత జాతీయత భావాలను అలవర్చుకుంటూ దేశ పునర్నిర్మాణానికి అంకితమవ్వాలని ఏబీవీపీ ప్రాంత సంఘటన మంత్రి తోట లవన్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం భైంసాలోని వాసవి హైస్కూల్ జరిగిన ఏబీవీపీ అభ్యాస వర్గ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.దేశభక్తిని పెంపొందించుకుంటూ సన్మార్గంలో పయనించాలన్నారు. క్రమశిక్షణతో వ్యవహరించుకంటూ మార్గదర్శకంగా ముందుకు సాగాలన్నారు. ఏబీవీపీ ప్రతినిధులు ఆదర్శవంతమైన తీరుతో విద్యార్థులు, యువతలో జాతీయ భావాలను పెంపొందింప చేసేందుకు గాను ప్రణాళికబద్ధంగా పాటుపడాలన్నారు.దేశ సేవలో ప్రధాన భాగస్వామ్యం అందించే దిశగా చైతన్యపరచాలని పేర్కొన్నారు. విద్యార్థి లోకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాజీలేని రీతిలో పోరుబాట చేపట్టాలన్నారు. జాతిని జాగృతపరచేందుకు కృషి చేయాలని సూచించారు. లేని పక్షంలో పరిషత్ ఆధ్వర్యంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని వెల్లడించారు.

భక్తుల కొంగుబంగారం కనకదుర్గమ్మ!

- కనకాపూర్‌లో కొలువైన అమ్మవారు
- భక్తి, విశ్వసానికి ప్రతీక అమ్మోరు
- కనక దుర్గాదేవి అమ్మవారికి మహా హారతి, పూజా కార్యక్రమం

లోకేశ్వరం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కనకాపూర్ గ్రామంలో విజయవాడలో ప్రసిద్ధి చెందిన కనకదుర్గాదేవి ఆలయంలా నిర్మల్ జిల్లాలో కేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామంలో కొన్నేళ్ల కిందట పంటలు బాగా పండక అయోమయ స్థితిలో ఉండగా లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ నది ఒడ్డున వెలసిన బ్రహ్మేశ్వర అతి పురాతన అతిమ హిమగల శివాలయం ఒకప్పుడు ఎవరికి తెలియదు. అతి చిన్న వయస్సులో చుట్టూ ముళ్ల పొదలు దాంట్లోకి వెళ్లా లంటే భయపడే స్థితిలో ఉండే ఆ ఆలయానికి శివునికి సేవ చేయాలనే ఉద్దేశ్యంతో గతంలో కరెంటు రాకపోకలు లేకపోయినా అక్కడే ఉంటూ చిన్న వయస్సులో శివుని సేవ చేసి దిన దినాన ఆలయానికి భక్తులు వచ్చి దర్శిం చుకునేలా అన్ని ఏర్పాట్లు చేశారు. దాతల సహకారంతో అనాధలకు అన్నదానాలు, ఎన్నో సేవా కార్యక్రమాలు మహా యజ్ఞాలు చేస్తూ బ్రహ్మేశ్వర శివాలయానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారు. శ్రీశ్రీశ్రీ సత్యానంద సరస్వతి స్వామిని కనకాపూర్ గ్రామస్థులు గ్రామ పెద్దలు వెళ్లి మా గ్రామంలో పంటు పండడం లేదు. మరికొందరు అనారోగ్యం బారిన పడుతున్నారు. బతుకుదెరువు కోసం వివిధ గ్రామాలకు జీతాల కోసం వెళ్తున్నారు. ఎలా చే యాలి స్వామి అని అడడగా మీ గ్రామం పేరు కనకా పూర్ కావునా కనకదుర్గాదేవి ఆలయాన్ని నిర్మిస్తే అంతా మంచి జరుగుతుందని చెప్పగానే గ్రామ పెద్దలు, గ్రామస్థులు కలిసి చర్చింకుని మన గ్రామంలో ఎలాగైనా శ్రీ కనకదుర్గాదేవి ఆలయాన్ని నిర్మించాలని స్వామివారిని గ్రామానికి ఆహ్వానించి స్థలాన్ని పరిశీలించి భూమి పూజ నిర్వహించారు. శ్రీ కనక దుర్గాదేవి ఆలయం పూర్తి కాగానే తేదీ 01-11-2007 గురువారం రోజున ఉదయం 11:05 నిమిషాలకు ధనుర్ లగ్నంలో అమ్మవారి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట జరుపబడింది. 11 రోజులు గ్రామస్థులంతా నియమ నిష్టలతో మాంసాహారం, మద్యం మాని పూజా కార్యక్రమాల్లో గ్రామస్థులంతా కలిసి పాల్గొన్నారు. మహా యజ్ఞం ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించిన సంవత్సరం నుండి కోరిన వారి కోరికలు తీరుస్తూ ప్రతి సంవత్సరం అమ్మవారికి మొక్కుకొని పంటలు పెట్టడం ప్రారంభించారు. పంటలు బాగా పండి గ్రామస్థులంతా ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంటు న్నారు. కనకాపూర్ గ్రామంలో కొలువుదీరిన కనకదుర్గాదేవి ఆలయం భక్తు ల విశ్వాసానికి కేంద్ర బిందువుగా నిలుస్తోంది. గ్రామస్థుల శ్రమతో, సహకారంతో నిర్మించబడిన ఈ ఆలయం ఇప్పుడు ఆధ్యాత్మిక శోభతో మెరిసిపోతోంది. భక్తుల రాకపోకలు ఈ ఆలయాన్ని దర్శించుకు నేందుకు మహారాష్ట్ర, హైదరాబాద్‌తో పాటు పరిసర గ్రామాల నుండి భక్తులు భారీగా వస్తున్నారు. అమ్మవారిని దర్శించుకుంటే కోరిక లు తీరుతాయని భక్తులు నమ్మకం కలిగి ఉన్నారు. ప్రతి పౌర్ణమి, దసరా, నవరాత్రి వేళల్లో ఆలయం భక్తులతో నిండిపోతుంది.



సత్యానంద సరస్వతి స్వామి

విరాజిల్లే శక్తి...

కనకదుర్గా అమ్మవారు భక్తుల మనోకామనలను తీర్చే శక్తిగా పూజించబడుతున్నారు. ఆలయ పరి సరాలు ప్రశాంతతో నిండిన ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి.



కనకదుర్గా దేవి అమ్మవారి ఆలయం ఇదే

ప్రత్యేకత...

- శ్రీశ్రీశ్రీ సత్యానంద సరస్వతి స్వామి గ్రామస్థుల సహకారంతో నిర్మిత ఆలయం
- నవరాత్రుల్లో తొమ్మిది రోజుల ప్రత్యేక పూజలు
- చివరి రోజు అన్నదాన కార్యక్రమం
- కనకదుర్గా దేవి అమ్మవారి ప్రత్యేకత తె లిసిన గ్రామస్థులు చు ట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రతిరోజు శుక్రవారం, పౌర్ణమి రోజున భక్తుల రద్దీ మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల నుండి భక్తుల రాక, వివిధ ప్రాంతాల నుంచి వచ్చి అమ్మవారిని దర్శించుకుని వెళ్తున్నారు.



కనక దుర్గా అమ్మవారు

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ముథోల్‌లో కట్ చేసి సీఎం జన్మదిన వేడుకలు జరుపుతున్న దృశ్యం

ఖానాపూర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఖానాపూర్‌లో ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా స్థానిక లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం ఖానాపూర్‌లో బైక్ ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఉచితంగా పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ఛైర్మన్ అబ్దుల్ మాజీద్, మండలాధ్యక్షులు దొనికెని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మాజీ మున్సిపల్ ఛైర్మన్లు రాజురా సత్యం, అంకం రాజేందర్, మాజీ జిల్లా పరిషత్ ఆప్షన్ సభ్యులు యూసఫ్ ఖాన్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కావలి సంతోష్, మాజీ ఏఎంసీ ఛైర్మన్ కడార్ల గంగ నర్సయ్య, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా, జిల్లా నాయకులు జన్నారపు శంకర్, ఆసిఫ్ అలీ, శెట్టి శ్యామ్, మడిగెల గంగాధర్, సార్ల నర్సయ్య, మదిరే సత్యనారాయణ, ద్యావతి రాజేశ్వర్, తదితరులున్నారు.

ముథోల్‌లో...

ముథోల్: మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు మండలంలోని చించాల గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముథోల్‌లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రావుల గంగారెడ్డి ఆధ్వర్యంలో సీఎం జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. చించాలలో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుడ్డు ప్రసాద్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ సం దర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణను సీఎం అభివృద్ధి చేసి ప్రజల దీవెనలు పొందుతున్నారన్నారు. ప్రజల కోసం కాంగ్రెస్ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల శ్రీనివాస్, పతంగి కిషన్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, అజీజ్, దిగంబర్, కిషన్ పటేల్, నాగేష్, నజీమ్, జమీల్, బాబు, ప్రకాష్, నర్సింలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

భైంసా: మున్సిపల్ కేంద్రమైన భైంసాలో శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కమల జిన్నింగ్ ఫ్యాక్టరీలో పార్టీ ముథోల్ నియోజక వర్గ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే నారాయణ రావ్ పాటిల్ , గడ్డెన్న కాకా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యేలిరువురు పార్టీ ప్రతినిధులతో కలిసి కేక్‌ను కట్ చేసారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌వైస్ ఛైర్మన్ సిందే ఆనంద్‌రావ్ పాటిల్, ఫారుఖ్ అహ్మద్‌లు గడ్డెన్న కాకా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.



రబీ సీజన్‌లో ఎలాంటి పంటలు పండించాలి

తిరుమల, మండల వ్యవసాయ అధికారి, ఇచ్చోడ

ప్రశ్న: రబీ సీజన్‌లో విత్తనాలు ఎప్పుడు విత్తు కోవాలి?

జవాబు: అక్టోబరుచివరి వారం నుంచి నవంబరు రెండవ వారం వరకు శనగ విత్తనాలు వితుకుంటే బాగుంటుంది. గోధుమ పంట నవంబర్ మొదటివారం నుంచి చివరి వారం వరకు విత్తనాలు విత్తుకోవాలి. మినుములు, అక్టోబరు చివరి వారంలోనే పంటవేయాలి.

ప్రశ్న: రబీ సీజన్‌లో ఏలాంటి పంటలు పండిం చాలి?

జవాబు: వాతావరణం, భూమికి తగిన రీతిలో పంటలను సాగుచేసుకోవాలి. రబీ సీజన్‌లో గోధుమ, శనగ, మినుము, మొక్కజొన్న, జొన్న పంటలను పండించాలి.

ప్రశ్న:రబీ పంటకు నీటి వ్యవస్థ ఏవిధంగా ఉండాలి?

జవాబు: ఒక్కో పంటకు ఒక్కోరకంగా నీరు అవసరం పడుతుంది. పంటలకు నీటిని ఎక్కువగా ఇవ్వడం వల్ల పంటకు రోగాలు పెరుగుతాయి. డ్రిప్ లేదా స్ప్రింక్లర్ల పద్దతులతో నీటిని ఆదా చేయడానికి ఉపయోగకరం.

ప్రశ్న: ఎరువుల మోతాదు ఎంత వరకు అందించాలి?

జవాబు: శనగ పంటకు అయితే డీఏపీ ఏకరాకి 100కేజీలు, యూరియా ఏకరానికి 15కిలోలు, ఎంఓపీ ఏకరాకి 15 కిలోలు, జిప్సమ్ ఏకరానికి 200కిలోల వరకు కలిపి పంటలకు అందించాలి.

ప్రశ్న: రైతులకు మీరు ఇచ్చే సూచనలేంటి?

జవాబు: ముఖ్యంగా రైతులు విత్తనాలు ధృవీకరించిన సంస్థల నుంచి మాత్రమే కొనుగోలు చేయాలి. వర్షాపాతం ఆధారంగా నీటి నియంత్రణ చేయాలి. మార్కెట్ ధరలపై ముందుగానే సమాచారం తెలుసుకొని ఉండాలి.

● ఇచ్చోడ, ఆంధ్రజ్యోతి

చలో..చలో.. కవ్వాల్



దోబీనగర్ సమీపంలో ఏర్పాటు చేసిన కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లో ఏర్పాటు చేసిన ఐ లవ్ కవ్వాల్

- దట్టమైన వృక్షాలతో పరుచుకున్న అభయారణ్యం
- అడుగడునా వన్య ప్రాణుల సందడి
- ఉదయం పూట దట్టమైన అటవీ ప్రాంతంలోనే మకాం
- రాత్రి వేళ కనువిందు చేయనున్న పులులు, మనుబోతులు, జింకలు, ఎలుగుబంట్లు వంటి అటవీ జంతువులు

ఉట్నూర్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): కవ్వాల్ అభయారణ్యంలో ప్రయాణం కనువిందు చేస్తుందని చెప్పడానికి ప్రయాణం చేసిన వారికే అర్థమవుతుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ మండలం నుంచి బస్సులలో, కార్లలో, ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రయాణికులకు, బాటసారులకు ప్రయాణం కనువిందుగా ఉంటుంది. కొత్తగూడ చెక్‌పోస్టు నుంచి మొదలయ్యే ప్రయాణంలో కోలాంగూడా దాటగానే అడవి ప్రారంభమవుతుంది. దంతనపల్లి, బీరుసాయిపేట మధ్య బీర్సాయిపేట కోలాంగూడ దాటగానే అల్లంపల్లి చౌరస్తా మీదుగా ప్రయాణం చేసే వారికి మధ్యలో గండిపోచమ్మ ఆలయం భక్తుల కోసం కొలువై ఉంది. గండిపోచమ్మ ఆలయం పరిసర ప్రాంతాలలోని అడవుల్లో ఉడుంపూర్, ఇందన్‌పల్లి క్రాస్‌రోడ్ నుంచి పాండవపూర్ చెక్‌పోస్టు వరకు ఇందనపల్లి చౌరస్తా నుంచి తాళ్లపేట వరకు దట్టమైన అడవి కనిపిస్తుంది. ఈ అడవుల గుండా ప్రయాణం సాగిస్తుంటే దట్టమైన అడవులు కనిపిస్తూ అడవుల మధ్య వన్యప్రాణుల సందడి జింకల, మనుబోతులు, అడవిపందులు, అడవి గేదెలు, కుందేళ్లు పాములు, ఉడుములు, ముళ్లపందులు లాంటి వన్యప్రాణులుకనిపిస్తుటాయి. ఈ అడవి ప్రాంతంలో చిరుత పులులు, ఏలుగుబంట్లు సైతం ఉన్నాయి. అవి రోడ్డు వైపు రాకుండా దట్టమైన అటవి ప్రాంతంలోని ఉండిపోతాయి. బస్సుల్లో ఉదయం సమయంలో సాయంకాలం సమయంలో ప్రయాణించే వారికి వన్యప్రాణులు కనిపిస్తుంటాయి. రాత్రి వేళల్లో కార్లలో ప్రయాణించే వారికి సైతం వన్యప్రాణులు రోడ్డు పైకి వచ్చి కనిపిస్తుంటాయి.

వేగం నియంత్రణ

కవ్వాల్ అభయారణ్యంలో ప్రయాణించే వాహనాలు కేవలం 30 కి.మీల వేగంతోనే ప్రయాణించాలని అటవి శాఖ నిబంధనలు పెట్టింది. అటవి ప్రాంతంలో రోడ్డుగుండా ప్రయాణించే సమయంలో వాహనాలకు ఎదురుగా వన్యప్రాణులు ఎదురు వస్తే వాటికి ప్రమాదంతో పాటు ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రయాణికులకు సైతం ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని భావించి వేగాన్ని నియంత్రించారు. కవ్వాల్ అభయారణ్యంలో ప్రయాణించే వారు తగు జాగ్రత్తలు తీసుకుంటేనే బాగుంటుందని అటవి శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.



దట్టమైన కవ్వాల్ అడవి



పచ్చని అడవుల మధ్య ఉన్న రోడ్డు





కవ్వాల్ అడవుల్లో కనువిందు చేసే వన్యప్రాణులు,నెమళ్లు

అడవిలో పులి ఉంది.. అటువైపు వెళ్లకండి..

- ఆదిలాబాద్ జిల్లా అటవీ అధికారుల ప్రచారం

బోథ్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా బోథ్ అడవులను పెద్ద పులి వీడడం లేదు. గత నాలుగు నెలల కాలంగా ప్రతీ నెలలో ఏదో ఒక చోట పులి పశువులపై దాడులు చేస్తూనే ఉంది. పులి బోథ్ రేంజ్ పరిధిలోని అడవులతో పాటు పక్కనే ఉన్న మహారాష్ట్ర అడవుల్లో సంచరిస్తూ ఉందని అటవీ శాఖ అధికారులు గుర్తించారు. పెద్దపులి తరుచుగా రెండు రాష్ట్రాలలో సంచరిస్తున్నదని నిర్ధారణకు వచ్చారు. అందులో భాగంగానే అన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు పులి సమాచారం పై వాల్ పోస్టర్లు అతికించారు. అంతేకాక మారుమూల గ్రామాల్లో సంబంధిత బీట్ ఆఫీసర్లు వాల్ పోస్టర్ల ప్రచారం చేయడంతో పాటు అటవీ ప్రేమికులకు, జంతు ప్రేమికులకు పులి కదలికలను గమనించాలని పేర్కొంటున్నారు.పులిజాడ కనిపించినట్లయితే అటవి శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలంటూ బీట్ ఆఫీసర్ల ఫోన్ నెంబర్లతో కూడిన వాల్ పోస్టర్లను అతికించారు.



బోథ్ తహసీల్దార్ కార్యాలయానికి అతికించిన వాల్ పోస్టర్

రోడ్డుపై గుంతలను పూడ్చరూ..



మన్నాపూర్ దగ్గర రోడ్డుపై గుంతలను పూడుస్తున్న దృశ్యం

నార్నూర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డులు గుంతలమయంగా మారాయి.వాహనాదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇటీవల ఆంధ్రజ్యోతిలో 'అడుగుకో గుంత.. అవస్థల చెంత!!' అనే శీర్షిక ప్రచురితమైంది. స్పందించిన జిల్లా అధికారులు శనివారం మన్నాపూర్ నుంచి తాడిహత్నూర్ వరకు ఉన్న గుంతలను మొరం మట్టితో పూడ్చివేయించారు. సమస్య పరిష్కారం కావడంతో మండల వాసులు, దళిత రత్న అవార్డు గ్రహీత కొరేల మహేందర్, దళిత జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంతోష్ మానే, మహార్ బెటాలియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంతారావు దుర్గే, జిల్లా కలెక్టర్‌కు, ఆంధ్రజ్యోతి పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

గోవింద నామస్మరణతో మార్మోగిన బరంపురం తిరుమల కొండ



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తలమడుగు, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని బరంపూర్ కొండపై స్వయంభుగా వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాస శనివారాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వెంకటస్వామి గోదాదేవికి అభిషేకం అర్చన నిర్వహించారు. అలాగే ప్రతి శనివారం భారంపూర్ వాస్తవ్యులు నాగిరెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ముడుపు కేదారేశ్వర రెడ్డి మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి భక్తుల సహకారంతో ఆలయం తెలంగాణ తిరుపతిగా అభివృద్ధి చెందుతుందన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఆలయంలో అన్నదానం నిర్వహించే భక్తులు మూడు నెలల ముందుగా తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆలయం గోవింద నామస్మరణతో మార్మోగిపోయింది. అదేవిధంగా శ్రీవారి సేవ కోసం మండలంలోని ఆయా గ్రామాల నుంచి భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక సేవ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో అదిలాబాద్ బెటాలియం డీఎస్పీ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియానికి కుర్చీల వితరణ

మావల, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియానికి దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్ కుర్చీలు అందజేసి గొప్ప మనసు చాటుకున్నారు. ఈ సందర్భంగా డీవైఎస్ఓ శ్రీనివాస్ ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఇండోర్ స్టేడియం ఇన్‌చార్జి కొమ్ము కృష్ణను సన్మానించారు. కుర్చీలు అందజేసిన దుర్గం శేఖర్‌ను ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలురి గోవర్ధన్ రెడ్డి, గిరిజన క్రీడల అధికారి పార్థ సారథి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజలింగు, రాము, రామకృష్ణ, ఎన్ఎన్కే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కుర్చీలను అందజేస్తున్న దుర్గం శేఖర్

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో బోథ్ నాయకులు

బోథ్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో శనివారం బోథ్ మండల నాయకులు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఖానాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ జాన్సన్‌నాయక్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్నికలప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఎన్నికల ప్రచారంలో టీఆర్ఎస్ బోథ్ మండల యూత్ అధ్యక్షుడు ప్రవీణ్ డాక్టర్ స్వామి మరలపల్లి మాజీ సర్పంచ్ రమేష్‌తో పాటుగ్రామాలనాయకులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బోథ్ మండల నాయకులు

క్రైం సమాచారం

నంద్‌గాంలో రేకుల షెడ్డు దగ్ధం

- రూ. 4లక్షల ఆస్తి నష్టం



అగ్ని ప్రమాదంలో దగ్ధమైన సామగ్రి

తానూర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): నిర్మల్‌జిల్లా, తానూర్ మండలం, నంద్‌గాం గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో ఓ నిరుపేద కుటుంబం సర్వం కోల్పోయింది. మన్కర్వార్ ఆనంద్ అద్దెకు ఉంటున్న రేకుల షెడ్డులో ప్రమాదవశాతు మంటలు చెలరేగి, వేగంగా వ్యాపించాయి. ఈ ఘటనలో షెడ్డు పూర్తిగా దగ్ధమైంది. అందులో రూ. 2.30లక్షల నగదు, రెండు తులాల బంగారం పూర్తిగా కాలి బూడిదయ్యాయి. వీటితో పాటు ఇంటి సామగ్రి, వస్తువులు, ఆహారపు ధాన్యాలు కూడా కాలిపోవడంతో బాధిత కుటుంబానికి తీవ్ర నష్టం వాటిల్లింది. మంటలు వ్యాపించి పక్కనే ఉన్న మరో రేకుల షెడ్డుకు కూడా మంటలు అంటుకోవడంతో అందులో ఉన్న సోయా, వేరు శెనగ బస్తాలు, శెనగ విత్తనాలు, డీఏపీ ఎరువులు కూడా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో మొత్తం రూ.4లక్షలపైనే ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు ఆనంద్ వాపోయాడు. అయితే ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేక పోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఎస్సై హన్మండ్లు స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. తీవ్ర నష్టంతో రోడ్డున పడిన నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య



రాజు(ఫైల్)

తానూర్,నవంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని బోసి గ్రామసమీపంలో గల ఓ డాబాలో బామిని గ్రామానికి చెందిన బాశెట్టి రాజు(41) శుక్రవారం అర్ధరాత్రి ఉరేసుకొని మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజు దాబాలో వంట పని మనిషిగా జీతం చేసేవాడు. అతిగా మద్యం సేవించడం వలన మద్యానికి బానిస అయ్యాడు. కొన్ని రోజులు మద్యం మానేయడంతో మతి స్థితమితం అయినట్లుగా ఉన్నాడు. శుక్రవారం రాత్రి మద్యం తాగడంతో మద్యం మత్తులోనే ఉరేసుకొని చనిపోయాడు. మృతుడి భార్య పుష్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హన్మండ్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

చికిత్స పొందుతూ చిన్నారి మృతి

నర్సాపూర్(జి), నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), నర్సాపూర్ వంట గదిలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయ పడిన నాలుగు సంవత్సరాల చిన్నారి సాన్విత 19 రోజులు మృత్యు వుతో పోరాడి శనివారం కన్ను మూసింది. గత నెల 20వ తేదీన తల్లి దివ్యశ్రీ పనిలో ఉండగా, ప్రాంగణంలో ఆడుకుంటున్న సాన్విత వేడి గా ఉన్న కూర గిన్నెలో ప్రమాదవశాత్తు పడిపో యిం ది. తీవ్రగాయాలు కాగా హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది.

నాలుగు మొరం ట్రాక్టర్ల సీజ్



బోథ్ స్టేషన్‌కు తీసుకువచ్చిన ట్రాక్టర్లు

బోథ్,నవంబరు8(ఆంధ్రజ్యోతి):సోనాల మండల కేంద్రం సమీపంలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతున్నారన్న సమాచారంతో స్థానిక ఎస్సై శ్రీసాయి శనివారం మధ్యాహ్నం ఆకస్మికంగా దాడి చేసి నాలుగు మొరం తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగింది. పట్టుబడిన ట్రాక్టర్లను స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా మొరం తరలిస్తున్న వాహనాల యజమానులు డ్రైవర్లు మొరానికి సంబంధించిన కాంట్రాక్టర్ పైన కేసులు వేయడం జరుగుతుందని ఎస్సై శ్రీసాయి వివరించారు. అక్రమంగా మరో తవ్వకాలు చేపడితే చర్యలు తప్పవన్నారు. కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు తమ చేన్లలో నుంచి మొరం విక్రయాలు జరుపుతున్నారని ఇది చట్టరీత్యా నేరం అన్నారు. మైనింగ్ అనుమతులు ఉంటే తప్ప మొరం విక్రయించరాదని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడి మృతి



రాజ్ కుమార్ (ఫైల్)

నర్సాపూర్(జి), నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): నందన్ ఎక్స్ రోడ్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంజులాపూర్ గ్రామానికి చెందిన ఒక ఉపాధ్యాయుడు మృతి చెందాడు. మంజులాపూర్ గ్రామానికి చెందిన రాజ్ కుమార్ వాసవి హైస్కూల్ (భైంసా)లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. శనివారం సహా ఉద్యోగి భూమారెడ్డితో ఇద్దరు ద్విచక్ర వాహనంపై భైంసా నుంచి నిర్మల్ వైపు వస్తున్నారు. ఈ క్రమంలో వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వా హనం వారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. కిందపడిన రాజ్ కుమార్ తల భాగంపైనుంచి వాహనం వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందారు. మరో వ్యక్తి భూమారెడ్డికి స్వల్ప గాయాలు అయ్యాయి.

విద్యార్థుల ప్రగతిపై అవగాహన

నిర్మల్ రూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని వాసవి ప్రైమరీ పాఠశాలలో శనివారం విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సీఈవో వేణుగోపాల్ రెడ్డి తల్లిదండ్రులకు జాతీయ పాఠ్య ప్రణాళిక ఫౌండేషన్ స్టేజ్ - 2022 అభివృద్ధి రంగాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పోతారెడ్డి, ప్రిన్సిపాల్ సుహాసిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులు

శ్రమదానంతో గుంతలు పూడ్చిన గ్రామస్థులు



రోడ్డు బాగు చేసుకుంటున్న కోసుపటేల్‌గూడ గ్రామస్థులు

సిరికొండ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): సిరికొండ మండల కేంద్రం నుండి సుంకిడి గ్రామపంచాయతీ పరిధిలోని కోసుపటేల్ గూడ మట్టి రోడ్డుపై ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో గ్రామ పెద్దలు, యువకులు శనివారం శ్రమదానం చేసి గుంతలు పూడ్చారు.గత ఏడాది ఈ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరైనప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల గుత్తేదారు పనులు చేపట్టడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. ఈ రోడ్డుపై ప్రతిరోజు ప్రయాణించే వాహనదారులు తరచుగా ప్రమాదాలకు గురవుతుండడంతో, గ్రామస్థులు ముందడుగు వేసి శ్రమదానానికి దిగారు. ఇదివరకే పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందించకపోవడంతో..స్వచ్ఛందంగా రోడ్డుపై గుంతలను పూడ్చే పనిని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్థులు గుంతల్లో రాళ్లు, మొరంను వేసి గుంతల రోడ్డును బాగుచేసుకున్నారు.గ్రామ నాయకుల శ్రమదానం అధికారులకు ఆదర్శం అని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు లక్ష్మణ్, ఇస్రు, జనార్ధన్, రమేష్ మహేష్, ఆత్మారాం, పాండు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సోన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): సోన్ సబ్ స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ అనిల్ కుమార్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాదాపూర్, గంజాల్, పాక్‌పట్ల సబ్ స్టేషన్ పరిధిలో గల పాక్‌పట్ల, గాంధీనగర్, ఓల్డ్ పోచంపాడ్ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. రైతులకు త్రీ ఫేస్ కరెంటు అంతరాయాన్ని రాత్రి సమయంలో ఇవ్వబడునని తెలిపారు.

కొండెక్కిన కోడిగుడ్డు ధర

- దిగొచ్చిన చికెన్ ధర
- కేజీ చికెన్ రూ. 200
- ఒక కోడిగుడ్డు ధర రూ. 7



కోడిగుడ్లు

ముథోల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. నూనెలు, పప్పులు, ఉప్పుల ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. కూరగాయల ధరలు కూడా బెంబేలెత్తిస్తున్నాయి. దీంతో ఏం కొనెట్టు లేదు.. ఏం తినేట్టు లేదని పేద, మధ్య తరగతి ప్రజలు నిట్టూరుస్తున్నారు. మూలికే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా తాజాగా కోడిగుడ్డు ధరలు కూడా అమాంతం పెరిగాయి. రోజు రోజుకు ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. హోల్ సేల్ మార్కెట్‌లో ఒక్కో కోడి గుడ్డు ధర రూ.6 ఉండగా రిటైల్ మార్కెట్‌లో రూ. 7 వరకు పలుకుతోంది. బహి రంగ మార్కెట్‌లో కోడిగుడ్ల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ఇదే సమయంలో చికెన్ ధరలు తగ్గుతూ వస్తున్నాయి. చలి కాలంలో గుడ్ల వినియోగం పెరగడంతో పాటు ఉత్పత్తి తగ్గడంతో గుడ్డు ధర కొండెక్కగా ఎలాంటి శుభ కార్యాలు, పెళ్లిళ్ల సీజన్ కాకపోవడంతో చికెన్ ధరలు తగ్గుముఖం పట్టాయని చెప్పుకోవచ్చు. దీంతో చికెన్ ధర దిగొచ్చింది. అయితే కోడిగుడ్డు ధర మాత్రం పెరిగింది. ఒక కోడి గుడ్డు ధర హోల్ సేల్‌గా రూ.6 కాగా, రిటైల్‌గా రూ.7 పలుకుతుంది. చలికాలంలో కోడిగుడ్ల ధరలు పెరగడం సాధారణమేనని కొంద రు వ్యాపారులు చెబుతున్నారు... కానీ సహజంగానే వాటికి డిమాండ్ పెరుగు తోందని పలువురు వ్యాపారులు పేర్కొంటున్నారు. మొన్నటి వరకు కార్తీక మాసం ఉండటంతో ప్రజలు మాంసాహారానికి దూరంగా ఉండటంతో డిమాండ్ పడి పోయిందని, ఫలితంగా చికెన్ ధరలు దిగొచ్చాయని వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుతం కేజీ చికెన్ ధర రూ. 200లుగా పలుకుతుంది. ఏది ఏమైనా కోడి గుడ్డు ధర పెరగడంతో సామాన్యుడికి ఆర్థిక ఇబ్బందే.

నీటి చుక్క.. లెక్క పక్కా

- సెన్సెస్ షెడ్యూల్‌ను ఖరారు చేసిన సర్కారు
- సిబ్బందికి మొదలైన శిక్షణ
- మొబైల్ యాప్‌లోనే సర్వే వివరాలు నమోదు



జిల్లా కేంద్రంలో దివ్య నగర్ కాలనీలో ఉన్న చిన్న నీటి కుంట



పెంబి మండల కేంద్రంలోని వ్యవసాయ బావి ఇదే

నిర్మల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని చిన్న నీటి వనరుల లెక్కింపునకు సంబంధిత యంత్రాంగం సమాయత్తమవుతోంది. ప్రతీ ఐదు సంవత్సరాలకు ఒకసారి చేపట్టాల్సిన ఈ సెన్సెస్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వం ఇప్పటికే ఖరారు చేసింది. ఇందులో భాగంగానే ఈ నెల 17వ తేదీ నుంచి జిల్లాలోని అన్ని రకాల చిన్న నీటి వనరుల లెక్కింపు ప్రక్రియ మొదలుకాబోతోంది. భారత ప్రభుత్వ పరిధిలోని జలశక్తి కార్యక్రమంలో భాగంగా ఈ గణన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. గతంలో 2017-2018 సంవత్సరంలో ఈ చిన్న నీటి వనరుల గణన కార్యక్రమాన్ని నిర్వహించారు. మళ్ళీ ఇప్పుడు ఈ నెల 17వ తేదీ నుంచి చేపట్టేందుకు సీపీవో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా ఈ గణనలో గొట్టపు బావులు, ఓపెన్ బావులతో పాటు చెరువులు, చిన్న పాటి కుంటలు, అలాగే 2వేల హెక్టార్‌ల లోపు సాగునీరు అందించే మిని ప్రాజెక్టులను సైతం ఈ గణనలో పరిగణలోకి తీసుకోబోతున్నారు. వీటన్నింటి వివరాలను నమోదు చేసి ప్రభుత్వానికి అందించనున్నారు. ఏఏ గ్రామంలో ఎన్నెన్ని నీటి వనరులు ఉన్నాయనే విషయంతో పాటు వాటి పరిస్థితి ఎలా ఉందనే అంశం వెలుగులోకి రాబోతోంది. 2017- 2018 సంవత్సరంలోని గణన రికార్డుల ఆధారంగా రూపొందించిన రికార్డులను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం చేపట్టే సెన్సెస్ వివరాలను సేకరించనున్నారు. ఇలా చేపట్టిన గణన వివరాలను కేంద్ర జలశక్తి శాఖకు నివేదించనున్నారు. సెన్సెస్ నివేదికల ఆధా రంగానే భవిష్యత్‌లో నీటి వనరుల రంగానికి కేంద్ర ప్రభుత్వం వివిధ స్కీంల కింద ఆర్థిక సహకారం అందించే అవకాశాలుంటాయనిచెబుతున్నారు.

క్షేత్రస్థాయి సిబ్బందికి మొదలైన శిక్షణ..

కాగా చిన్న నీటి వనరుల గణన కోసం క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సిబ్బందికి ఇప్పటికే శిక్షణ మొదలైంది. దీనికి సంబంధించిన మెటీరియల్‌ను కూడా అందుబాటులో ఉంచుతున్నారు. కాగా గ్రామ పరిపాలన అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ టెక్నీషియన్‌లు ఈ చిన్న నీటి వనరుల గణనను చేపట్టనున్నారు. వీరందరి అవసరాన్ని బట్టి సంబంధిత తహసీల్దార్‌లు బాధ్యతలు అప్పగించనున్నారు. ప్రతి రోజూ నిర్వహించే ఈ చిన్న నీటి వనరుల గణన లెక్కల నివేదికలను ఎప్పటికప్పుడు రాష్ట్ర సర్కారుకు నివేదించనున్నారు. సంబంధిత సీపీవో అధికారులే కాకుండా రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులు సైతం ఈ గణన ప్రక్రియను పర్యవేక్షించే విధంగా కార్యచరణ రూపొందిస్తున్నారు.

గణన కోసం యాప్ రూపకల్పన..

కాగా జిల్లా వ్యాప్తంగా చిన్న నీటి వనరుల గణనను పకడ్బందీగా నిర్వహించేందుకు మ్యానువల్ పద్ధతిని పక్కన పెట్టి ఆన్‌లైన్ పద్ధతిలో చేపట్టబోతున్నారు. ఇందులో భాగంగానే సాంకేతికతను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని నిర్ణయించారు. దీని కోసం గానూ ప్రత్యేకంగా ఓ యాప్‌ను సైతం రూపొందించారు.

'ప్రాణదాతలు'

- బాసర గోదావరి తీరంలో నిస్వార్థ సేవతో కాపాడుతున్న వైనం





బాసర, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): సరస్వతి అమ్మవారి దర్శనార్థం బాసరకు వచ్చే భక్తులకు గోదావరి నది క్షేత్రమే మొదటి గమ్యం. అమ్మవారి దర్శనం కంటే ముందు పవిత్ర గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించడం ఇక్కడ ఆనవాయితీ. అయితే, ఈ క్రమంలో చోటుచేసుకునే ప్రమా దాల నుంచి భక్తులను రక్షించి, తమ నిస్వార్థసేవతో బాసర జాలర్ల కుటుంబాలు 'ప్రాణదాతలు'గా నిలుస్తున్నాయి. ఏ ప్రభుత్వ అధికారి చెప్పకపోయినా, ఎలాంటి వేతనం ఆశించకపోయినా, తమ సామాజిక బాధ్యతగా వీరు భక్తులకుసేవ చేస్తు న్నారు.

సాహసంతో.. మహిళలు, యువకులు

ముఖ్యంగా, జాలర్ల కుటుంబాలకు చెందిన మహిళలు సైతం భక్తుల రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటీవలే జ్యోతి గంగామణి, గంగామణి అనే ఇద్దరు మహిళలు నీటిలో మునిగిపోతున్న ఒక భక్తుడిని నది లోపల నుంచి సాహసంగా బయటకు తెచ్చి ప్రాణాలతో రక్షించారు. అంతేకాకుండా, నది తీరంలో ఉండే ఓ యువకుడు.. గోదావరి బసవంతెన పై నుంచి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని హుటాహుటిన వెళ్లి అపాయం నుంచి కాపాడి, ఒడ్డుకు చేర్చాడు. ఇప్పటికే పలు వురు భక్తులను నదిలో మునిగిపోతుం డగా వీరు కాపాడి, ప్రాణాలను నిలిపారు. వీరు నిత్యం నది తీరంలో ఉంటూ, స్నానాలు చేసే భక్తు లు లోపలికి వెళకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తుంటారు. అయినా, కొన్ని సందర్భాల్లో ప్రమాదాలు జరిగి భక్తులు ప్రాణాలు కోల్పోతున్నారు.

సేవకు గుర్తింపు .. భక్తులకు భద్రత కావాలి

సాధారణంగా ఈ జాలర్ల కుటుంబాలు భక్తులు నదిలో వేసే చిల్లర నాణేలసేకరణ ద్వారా ఉపాధి పొందుతుంటాయి. ఇంతటి గొప్ప నిస్వార్థసేవ అందిస్తున్న వీరి కృషిని ప్రభుత్వం లేదా దేవస్థానం గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వీరికి ప్రభుత్వం నుంచి కానీ, దేవస్థానం నుంచి కానీ ఎంతో కొంత నెలవారీ వేతనం అందిస్తే, వారికి స్థిరమైన ఉపాధితో పాటు, గోదావరి నది వద్ద భక్తుల రక్షణ వ్యవస్థ మరింత మెరుగుపడినట్లు అవుతుందని భక్తులు అభిప్రాయ పడుతున్నారు.

చిన్న వేతనంతో ఉపాధి కల్పిస్తే బాగుంటుంది..

గంగామణి (మహిళా జాలరి)



నీటిలో ఎవరైనా ప్రమాదంలో ఉన్నారని తెలిస్తే మాకు వేరే ఆలోచన రాదు. వెంటనే వెళ్తాం. అదీ మా బాధ్యత అనుకుంటాం. కానీ, ఎండలో, చలిలో రోజంతా ఇక్కడే ఉంటాం. దేవస్థానం నుంచి గానీ, ప్రభుత్వం నుంచి గానీ చిన్న గుర్తింపు, నెలకు ఒక చిన్న వేతనం ఇస్తే బావుంటుంది

నది మధ్యలో నుంచి తీసుకువచ్చా..

కర్రే సాయిలు బాసర



వంతెన పైనుంచి దూకిన వ్యక్తిని చూసి వెంటనే నదిలోకి దూకేశాను. మాకు నదిలో ఈత కొత్త కాదు. భక్తులు లోతులోకి వెళ్తున్నా, ప్రమాదంలో ఉన్నా రక్షించడం మా రక్తంలోనే ఉంది. భక్తులు ప్రాణాలతో ఒడ్డుకు చేరినపుడు ఒక సంతృప్తి లభిస్తుంది. పూర్తిస్థాయిలో నియమించుకుంటే మరింత సమర్థవంతంగా, ధైర్యంగా చేయగలం. ప్రమాదాలను పూర్తిగా తగ్గించవచ్చు.

చిల్లర నాణేలసేకరణతోనే ఉపాధి

జ్యోతి గంగామణి (మహిళా జాలరి)



భక్తులు మాకు చిల్లర వేస్తేనే మా పొట్ట నిండుతుంది. అందుకే రోజంతా ఇక్కడే నీటిలో ఉంటాం. ఈ క్రమంలో ఎవరైనా ప్రమాదంలో ఉంటే చూస్తూ ఊరుకోలేము. భక్తుల ఆశీస్సులు, దేవుడి దయతోనే వారిని రక్షించగలుగుతున్నాం. మా సేవను గుర్తించి, కనీసం దేవస్థానం మాకు రక్షణ సిబ్బందిగా నియమించుకోవాలి.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పెంబి విద్యార్థిని



అనూజ

పెంబి, నవంబరు 8 (ఆంధ్ర జ్యోతి) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గుట్టే అనూజ 10వ తరగతి విద్యార్థిని ఇటీవల మంచిర్యాల జిల్లా కేంద్రం ఆచలాపూర్‌లో జరిగిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో నిర్మల్ జిల్లా తరఫున క్రీడల్లో పాల్గొని ఉత్తమ క్రీడను ప్రదర్శించి ఫైనల్‌లో ఆసిఫాబాద్ పైన ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో నిర్మల్ జిల్లాను మొదటి స్థానం సాధించడానికి కృషి చేయడంతో, రాష్ట్ర స్థాయికి ఎంపికైందని, ఈ నెల 9, 10వ తేదీల్లో భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఏడుల్ల బయ్యారంలో జరిగే ఎస్‌జీఎఫ్ యూ17 కబడ్డీ తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడల్లో ఉమ్మడి ఆదిలాబాద్ తరుపున పాల్గొనడానికి అర్హత సాధించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాం చందర్, పీఈటీ కోలా రాము తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న దృశ్యం

లోకేశ్వరం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బామ్ని(కే) గ్రామానికి చెందిన పల్లుల ప్రశాంత్ సోదరుడు పల్లుల శ్రీనివాస్ కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యామ్‌సుందర్ శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట బీఆర్ ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యామ్ సుందర్, మాజీ ఎంపీటీసీ దత్తు పటేల్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాళం గంగయ్య, బీఆర్ఎస్ సోషల్ మీ డియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, మా జీ ఉప సర్పంచ్ వినోద్, నాయకులు సుధా కర్, చింటూ, నరేష్, తదితరులు ఉన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

బోధన్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): 10 టన్నుల పీడీఎస్ బియ్యం పట్టివేతపై శనివారం కేసు నమోదు చేసినట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 4 న అమ్దాపూర్ గ్రామ శివారులో అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్‌తో పాటు పోలీసులు తనిఖీ చేశారు.

కూర'గాయాలు'

- ఇబ్బందుల్లో సామాన్యులు
- మంట పుట్టిస్తున్న పచ్చి మిర్చి
- సామాన్యుడికి అందనంటున్న బీర, సోర, వంకాయ, కాలిఫ్లవర్



మార్కెట్‌లో కూరగాయలు

ముథోల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. గత రెండు నెలలతో పోలిస్తే రేట్లు అమాంతం పెరిగిపోయాయి. మిర్చి కొనక ముందే మంట పుట్టిస్తుంది. కూరగాయల్లో రారాజైన వంకాయ సామాన్యులకు అందనంత దూరంలో ఉంది. దీంతో కూరగాయలను కొనేందుకు జనం జంకుతున్నారు. ఓవైపు పెరిగిన గుడ్ల ధరలు, మరోవైపు పెరిగిన కూరగాయలను చూసి ఆవేదన చెందుతున్నారు. సంచితో కూరగాయల మార్కెట్‌కు వెళ్లాలంటేనే హడలిపోతున్నారు సామాన్య జనం. పెరిగిన కూరగాయల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. రెండు నెలల రోజుల్లో అంతకంతకు పెరిగిన ధరలు... వినియోగ దారులకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. పచ్చి మిర్చి, కాకరకాయ ధరలు అమాంతం పెరిగిపోయాయి. క్యారెట్, మిర్చి, చిక్కుడు, బీర ధరలు సెంచరీ దగ్గరలో పరుగులు పెట్టగా మిగతా కూరగాయలు ఆఫ్ సెంచరీ దాటడంతో సామాన్యులు కొనలేక సత మతమవుతున్నారు. ఇక్కడి మార్కెట్‌లో అన్ని కూరగాయల ధరలు డబుల్, త్రిబుల్ రేట్లు అయ్యాయి. వంకాయ కిలో రూ.80, ఆలుగడ్డ రూ. 40, క్యాబేజీ రూ. 80, చిక్కుడు రూ. 120, మిర్చి రూ. 80, బెండకాయ రూ. 80, బీర రూ. 80, దొండకాయ రూ. 100, క్యాప్సికమ్ రూ. 100, బీట్‌రూమ్ రూ. 100 పలుకుతున్నాయి. మొన్నటి వరకు రూ. 30 రూపాయలున్న టమాట ధర రూ. 40, వెల్లుల్లి రూ. 70, దోస రూ. 40, పచ్చి బఠాణి రూ. 80, పాలకూర కిలో రూ. 150, మెంతి కట్ట రూ. 20లకు చేరింది. సోరకాయ రూ.40, బీరకాయ రేట్లు కిలో రూ.110 భగ్గుమంటున్నాయి. కొన్ని రకాల కూరగాయలయితే వెతికినా అసలు మార్కె ట్‌లోనే కని పించడం లేదు. ఇక వీటితో పాటు ఆకుకూర ధరలు ఆకాశాన్నంటుతుండడంతో సామాన్యులు దిక్కులు చూస్తున్నారు. మరో రెండు నెలల వరకు కూరగాయల ధరలు ఇలాగే ఉం టాయని వ్యాపారులు చెబుతున్నారు. పెరిగిన కూరగాయల ధరలను చూసి జనం బెంబేలెత్తిపోతున్నారు. గతంలో కిలో కూరగాయలను తీసుకెళ్లే కస్టమర్లు ప్రస్తుతం అరకిలో, పావు కిలోతోనే సరి పెట్టు కుంటున్నారు. ఒకప్పుడు రూ.100 తీసుకెళ్తే సంచి నిండా కూర గాయలు వచ్చేవని, ప్రస్తుతం 300లు తీసు కెళ్లినా సరిపడా వెజిటేబుల్స్ రావడం లేదని ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుత వాతా వరణ పరిస్థితుల వల్ల కూరగాయల సాగు ఆశించినంత లేక పోవడంతో ప్రస్తుతం ఎన్నడూ లేని విధంగా కూరగాయల ధరలు మండిపోతున్నాయంటున్నారు రైతులు. ధరల పెంపుపై ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే కొండెక్కిన కూరలు కొనడం మానేశామం టున్నారు కస్టమర్లు. ఏదిఏమైనా కూరగాయల ధరల పరుగుతో ప్రజలు పరేషాన్ అవుతున్నారు.

అందాల కడెం

- ప్రకృతి అందాలను సొంతం చేసుకున్న కడెం ప్రాజెక్టు
- పర్యాటకులకు సౌకర్యాలు కల్పించాలి



ప్రాజెక్టులో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి బోట్ షికారు చేస్తున్న పర్యాటకులు

కడెం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఎతైన కొండలు, దిగువన పచ్చని చెట్లతో ప్రాజెక్టుకు అందాన్ని తెచ్చిపెడుతున్నాయి. ప్రాజెక్టుకు వచ్చే పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి. రెండో శనివారం సెలవు దినం ఉండడంతో వివిధ ప్రాంతాలకు చెందిన పర్యాటకులు జలాశయాన్ని సందర్శించారు. బంధువు, మిత్రులతో, కుటుంబ సభ్యులతో ప్రాజెక్టు అందాలను ఆస్వాదించి బోట్‌లో విహరించారు. కడెం పరిసరాల్లో సరదాగా కుటుంబ సమేతంగా గడిపారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి..

- చొప్పదండి రాజేష్



కడెం ప్రాజెక్టుకు వచ్చే పర్యాటకుల కోసం కనీస సౌకర్యాలు కల్పించాలి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు కనీస సౌకర్యాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా అభివృద్ధి చేస్తే వచ్చే పర్యాటకులకు ఇబ్బందులు ఉండవు.

పర్యాటక శాఖ అధికారులు నిధులు కేటాయించాలి..

- దీకొండ విజయ్



నిర్మల్ జిల్లాలోనే పెద్ద ప్రాజెక్టు కడెం ప్రాజెక్టు. పర్యాటక శాఖ అధికారులు నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తే ప్రాజెక్టు చాలా అభివృద్ధి చెందుతుంది. పర్యాటకులు కూడా పెరిగే అవకాశం ఉంటుంది.



కడెం ప్రాజెక్టు వద్ద సందడి చేస్తున్న పర్యాటకులు

వ్యాయామ విద్యకు ప్రాధాన్యం పెంచాలి

- వ్యాయామ విద్యా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

నిర్మల్ టౌన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : వ్యాయామ విద్యకు ప్రాధాన్యం పెంచాలని తెలంగాణ వ్యాయామ విద్యా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తునికి విజయ సాగర్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యకు ప్రాధాన్యత ఇవ్వటంతో పాటు వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం పీజీ పేట జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా నరాల సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా వెన్నెల భూమన్న, కోశాధికారిగా నచ్చేందర్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపన్న, నాగరాజు గౌడ్, నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజా గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం